# పత్రిక ప్రకటన

కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో **అర్బన్ ఆశా** ఉద్యోగ భర్తీ నిమిత్తం కర్నూల్ జిల్లాలో కర్నూల్ -8 , ఎమ్మిగనూరు -3 , ఆదోని - 4 వార్డ్ సెక్రటేరియేట్ అర్బన్ ఆశలు ఉద్యోగ భర్తీ నియమించుటకు నిర్ణయించడమైనది .

అభ్యర్థులకు ఉండవలసిన విద్యార్హతలు , జీతము మొదలగు వివరాలు దరఖాస్తు నమూనాతో పాటు https://kurnool.ap.gov.in/ వెబ్ సైట్ నందు పొందుపరచడమైనది.

కావున అర్హత మరియు ఆసక్తి కలిగిన అభ్యర్థులు https://kurnool.ap.gov.in/ వెబ్ సైట్ నుండి నిర్ణిత దరఖాస్తు నమూనాను డౌన్లోడ్ చేసుకొని పూరించిన తమ దరఖాస్తుతో పాటు , అవసరమైన సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలు మరియు తమ విద్యార్హతలకు సంబంధించిన మార్కుల జాబితాల జిరాక్స్ కాపీలతో 14-12-2022 వ తేదీ ఉదయం 10 .00 గంటలకు నుంచి 16-12-2022 సాయంత్రం 05 :00 వరకు వార్డ్ సెక్రటేరియట్ పరిధిలోని UPHC మెడికల్ ఆఫీసర్ గారికి స్వయంగా అందజేయవలెను. నిర్ణీత గడువు ముగింపు తర్వాత అభ్యర్థులు దరఖాస్తులు స్వీకరించబడవు.

**గమనిక :**

ఖాళీల జాబితా నందు సూచించిన స్థానిక వార్డ్ సెక్రటేరియట్ లలో నివాసం వుండే అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు. వేరే వార్డ్ సెక్రటేరియట్ చెందిన అభ్యర్థులు పరిగణలోకి తీసుకొనబడవు. నివాస ధ్రువీకరణ పత్రం లోని address ఖాళీల జాబితా నందు సూచించిన address ఒకేలా ఉండాలి.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు :**

- తప్పని సరిగా మహిళా అభ్యర్థి, సంబంధించిన slum /వార్డ్ సెక్రటేరియట్ లలో నివసిస్తూ 25 సం// నుండి 45 సం// వయస్సు కలిగి వివాహిత అయి ఆ ఊరి కోడలు అయి ఉండాలి.
- పదవ తరగతి pass అయివుండాలి.
- తెలుగు బాగా రాయడం, చదవడం తప్పనిసరిగా వచ్చి ఉండాలి
- ప్రభుతేత్వర /స్వచ్ఛంద సంస్థల నందు పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది..

**దరఖాస్తు తో పాటు అందజేయవలసిన ధ్రువపత్రాలు ::**

1.నివాస ధ్రువ పత్రం ( Recent Received certificate attested by ward Administrator /Digital Assistant of concerned ward secretariate & concerned sachivalayam )

2. ఆధార్ కార్డు నకలు కాపీ. 3. 10 వ తరగతి pass అయినా మార్కుల నకలు కాపీ.

4. ప్రభుతేత్వర /స్వచ్ఛంద సంస్థల నందు పనిచేసిన నకలు కాపీ. 5. widow, Divorced-court నకలు కాపీ, 6. Bank fee Receipt

**గమనిక:2**

కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో **గ్రామీణ ఆశా** ఉద్యోగ భర్తీ నిమిత్తం కర్నూల్ జిల్లాలో కర్నూల్ -8 , ఆదోని -20 , పత్తికొండ - 18 డివిజన్ లలో **గ్రామీణ** సెక్రటేరియేట్ ఆశలు ఉద్యోగ భర్తీ నియమించుటకు నిర్ణయించడమైనది . Phc వైస్ గా ఖాళీల వివరాలు, కొరకు కర్నూల్ website మరియు మరిన్ని వివరాలకు phc మెడికల్ ఆఫీసర్ గారిని సంప్రదించవలెను.

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి
కర్నూల్